

# మనసు చూపిన దారి

కథ

కేసిరాజు ఫణిప్రసాద్

ఆదివారం. ఉదయం పదకొండు గంటలు. ఆఫీసు గేటులో అడుగుపెట్టాక, మరో అడుగు ముందుకు వెయ్యబోతూ ఆగిపోయాను. లోపలికెళ్లటానికి మనస్సొప్పటం లేదు. కారణం ఆదివారాలూ, సెలవు రోజుల్లోనూ, ఇంట్లో గడపటం నాకెంతో ఇష్టం. ఇన్నేళ్ల సర్వీసులో ఆదివారం నాడు ఇలా రావటం ఇదే మొదటిసారి. మామూలుగా అయితే ప్రతీ ఆదివారం ఈ సమయంలో ఇంట్లో మా ఆవిడతోనూ, పిల్లలతోనూ కలిసి భోజనం చేస్తూ ఎంతో సరదాగా ఉండేవాడిని. కాని ఈ ఆదివారం?

ఇష్టం లేని మనసు బాధతో నిట్టూర్చింది. అదే క్షణంలో నాలో ఒక కోరిక. కడుపు నిండా భోజనం చేశాను. ఇంటికెళ్లిపోయి నిద్ర పోవాలి. మూసుకుపోతున్న కళ్లను బలవంతంగా ఆపుకుంటున్నాను. నిద్ర పోవాలని అనుకుంటూ వెనక్కి తిరిగాను. మళ్లీ ఆగాను.

ఇంట్లో ప్రస్తుతం ఎలా ఉంటుందో, పరిస్థితులు ఎలా మారిపోయాయో జ్ఞాపకం వచ్చింది. అటూ వెళ్లటమా, ఇటు ఉండటమా అని ఊగిసలాడుతోంది మనసు. మామూలు రోజుల్లోనే ఆఫీసు నుంచి ఇంటికెళ్లగానే ఎదురవుతున్న సన్నివేశాలకి, తట్టుకోలేక సతమతమవుతున్నాను. ఇక ఆదివారం రోజంతా ఇంట్లో ఉండగలనా? కష్టం. ఈ కష్టాలను భరించే శక్తి నాకు లేదు. అంతే, గబగబా ఆఫీసులోకి వెళ్లిపోయాను.

ఆఫీసు వాతావరణం ఎంతో ప్రశాంతంగా ఉంది. ఎటు చూసినా నిశ్శబ్దం. నా సెక్షన్ వరకు నడిచి తలుపు తాళం తీయబోతూ, ఆగిపోయాను. ఆశ్చర్యం...! సెక్షన్ తలుపులు తెరిచి ఉన్నాయి. మా వాళ్లెవరో వచ్చి ఉండాలి.

సెక్షన్‌లో అడుగు పెడుతూ చూశాను. నా కొలీగ్ కృష్ణమోహన్ సీట్లో కూర్చుని ఉన్నాడు. అలికిడి విని తలెత్తి చూశాడు. "హలో విశ్వనాథ్, నువ్వు ఇవ్వాళ ఆఫీసు కొచ్చావేమిటి? ఈ రోజు ఆదివారం. మరిచిపోయావా?" ఆశ్చర్యపోతూ అడిగాడు.

"అబ్బే, మరిచిపోలేదు. అర్జెంటు వర్కు పెండింగ్ ఉంది. పూర్తి చెయ్యాలని వచ్చాను..." మాటలను కూడదీసుకుని అన్నాను.

"నీకు పెండింగ్ వర్కుందంటే మన ఆఫీసులో ఎవ్వరూ నమ్మరు. విన్నవాళ్లు నవ్విపోతారు. బలమైన కారణం ఏదో ఉండి ఉండాలి" నా స్వభావం తెలిసినవాడూ, నా దగ్గర స్నేహితుడూ కృష్ణమోహన్ మాటలకు జవాబు నా దగ్గర లేదు. అందుకే మాట్లాడకుండా ఉండిపోయాను. నా సీట్లో కూర్చుని, కాసిని మంచినీళ్లు తాగాను.

"అవును విశ్వనాథ్, నిన్ను ఒక మాట అడుగుతున్నాను. ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలి..." కృష్ణమోహన్ లేచి నా సీటు కెదురుగా వచ్చికూర్చున్నాడు.

అలాగేనని తలూపాను.

"పల్లెటూళ్లో మీ నాన్నగారు ఒక్కరే ఉంటున్నారన్నావు. రిటైరై సంవత్సరం దాటిపోయింది. మనింటికొచ్చేసి మాతోపాటు కలిసుండమని ఎన్నిసార్లు బతిమాలినా ఆయన ఒప్పుకోవటం లేదని ఎన్నోసార్లు బాధపడ్డావు. చివరికి మీ పిల్లల చేత ఉత్తరాలు రాయించి ఇక్కడకు రావటానికి ఆయన్ని ఒప్పించావు..."

కృష్ణమోహన్ మా ఫ్యామిలీ ఫ్రెండ్. అతను వాళ్లావిడతో తరచూ మా ఇంటికి వస్తుంటాడు. మా కుటుంబవిషయాలు తెలిసినవాడు.

"మీ నాన్నగారిని ఇంటికి తీసుకురావటానికి నీతో పాటు నేను కూడా స్టేషన్‌కి వచ్చాను."

నేను అతన్ని మా నాన్నగారికి పరిచయం చేసిన విషయం జ్ఞాపకం పెట్టుకుని మరీ, నాతో మాట్లాడుతున్నాడు. "అన్నట్టు మరో విషయం, మా నాన్న మాతోపాటే ఉండటం మాకెంతో ఇష్టం. అంతే కాదు 'మా ఇంట్లో ఆయన ఉండటం వల్ల మాకెంతో ధైర్యంగా ఉంటుం'దని ఎన్నోసార్లు నువ్వు అంటుంటే, నిన్ను నేను ఎంతగానో మనసులో అభినందించాను. పైగా ఎక్కువ సేపు మీ నాన్నగారితోనే గడపటం నాకెంతో సంతోషంగా ఉంటుందని కూడా చెప్పావు. నాకు తెలిసి, మీ నాన్నగారు మీ ఇంటికొచ్చి ఒక నెలైందనుకుంటాను."

అతని మాటలకు అవునని తలూపాను. "మరి ఇవ్వాళ ఆదివారం ఆయన్ని ఇంట్లో ఉంచి నువ్వు ఆఫీసుకొచ్చావు. అంటే మీ నాన్నగారి విషయంలో..." మాటలు ఆపి, నన్నే సూటిగా చూస్తుండిపోయాడు.

కృష్ణమోహన్ చూపుల్లో ఎన్నో అనుమానాలు! విలవిల్లాడిపోతోంది నా హృదయం. చెప్పి అభిమానాన్ని చంపుకోనా? చెప్పకుండా వ్యక్తిత్వాన్ని కించపరుచుకోనా? ఇంటి విషయం బయటపెట్టాలా, ఎటూ తేల్చుకోలేని ఇరకాటంలో పడ్డాను నేను. అది కూడా, అనూహ్యంగా ఆప్తమిత్రుని సమక్షంలో!

మా నాన్నగారి ప్రస్తుతమనస్తత్వం ఇదే అని చెప్పుకోవలసిన స్థితి... చివుక్కుమంది మనసు. నాన్నగారిని నాతో ఉంచుకుని ఆయన్ని సుఖపెట్టాలని ఎన్నిసార్లు అనుకున్నాను, ఆయన్ని ఎంత అపురూపంగా చూసుకోవాలని మా ఆవిడా, పిల్లలకు ఎన్ని విధాలుగా వివరించాను! గతం కళ్ల ముందు కదలాడుతోంది. ఫలితంగా కళ్లలో నీళ్లు. కృష్ణమోహన్‌కి కనిపించకుండా రెప్పల చాటున దాచుకుంటున్నాను.

“విశ్వనాథ్, నాకు తెలిసిన విషయం చెపుతున్నాను. మనల్ని కన్నవాళ్లని గౌరవంతోనూ, అభిమానంతోనూ, మనలో ఒకరుగా అనుకుంటూ ప్రవర్తుంచటం, మనకి దక్కిన అరుదైన అవకాశం. అంతే కాదు మనకి జన్మనిచ్చినవాళ్లని పూజించటం అదృష్టం. నీలాంటి మంచి మనిషికి ఇంత కన్నా విశదంగా చెప్పవలసిన అవసరం లేదనుకుంటా.”

‘మా నాన్నగారు ప్రయివేట్లు చెప్పగలరు. దయచేసి మీ పిల్లల్ని మా ఇంటికి పంపండి, అలా వీలు కాకపోతే మా నాన్నగారే మీ ఇళ్లకు వస్తారు’ అని నేను చెప్పగలనా? అలా చెబితే, ‘కొడుకు ఇంట్లో ఆదరణ కరవైపోయుంటుంది. పాపం ముసలాయన తనని తానే పోషించుకునే స్థితిలో ఉండి ఉంటాడు’ అని ఎవరిష్టమొచ్చినట్టుగా వాళ్లు మాట్లాడి నన్ను అసహ్యించుకుంటారా, లేదా? నువ్వే చెప్పు...” కృష్ణమోహన్‌ని మార్గం చూపెట్టమనే అర్థంతో మాట్లాడాను.

నాన్నగారి విషయంలో జరగకూడని తప్పు జరిగిందనీ, అదీ నా వల్లేననీ అనుకుని, మాట్లాడుతున్నాడు కృష్ణమోహన్.

సహనం సన్నగిల్లిపోవటం మొదలైంది నాకు. “కృష్ణమోహన్, విషయం ఏమిటో నీకు తెలియదు. అలాగని ఊరుకోకుండా, నేను చెప్పేటంతవరకూ ఆగకుండా తొందరపడటం, అందులోనూ నీలాంటి తెలివైన స్నేహితుడు ఇలా మాట్లాడటం, సమంజసంగా లేదు” మాటకి మాట అంటించాను.

నా మాటలలో చురుకుదనం అర్థం చేసుకున్నాడు. మరో మాట అనలేదు.

కాని నా మనసు కుదురుగా ఉండలేకపోతోంది. “మా నాన్నగారు ఇంట్లో అడుగు పెట్టగానే, మా ఆవిడ ఉమ ఎంత సంతోషంగా ఎదురెళ్లిందో వర్ణించలేను. ‘మావయ్యగారూ, భోజనంలోకి కూరలు ఏమిటి చెయ్యాలో మీ ఇష్టం. కోడలు పరాయిదని ఆలోచించకండి. మీకేది కావాలన్నా చేసిపెట్టటమే నా ఉద్దేశం’ అంది. ఇక పిల్లలు ‘మా తాతయ్య గారొచ్చారు. రండి, మీకు చూపిస్తాం’ అంటూ ఫ్రెండ్స్‌కి చూపిస్తూ, ఒకటే సంబరపడిపోతున్నారు. స్కూలు నుంచి రాగానే నాన్నగారిని రోజూ ఎక్కడికో అక్కడికి తీసుకెడుతున్నారు. వాళ్లతో వెళ్లటం నాన్నగారికి కూడా చాలా బావుంది. ఇదంతా చూస్తుంటే ఇన్నేళ్లుగా నేను పోగొట్టుకున్న అమూల్యమైన క్షణాలు ఇప్పటికైనా పొందగలిగానని తృప్తిగా ఎన్నోసార్లు అనుకుంటూనే ఉన్నాను.”

“మన పెద్దవాళ్లు ఇంట్లో ఉంటే మనకి ఒక అండ ఉన్నట్టుగా ఉంటుంది. ఇంటికి కూడా నిండుదనం వస్తుంది.” నా మాటలు వింటూ మధ్యలో కృష్ణమోహన్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.

“ ‘ఒరేయ్ విశ్వం, పిల్లల్ని నేనే స్కూలుకి తీసుకెళ్లి, మళ్లా ఇంటికి తీసుకొస్తాను’ అని ఒక రోజు నాన్నగారు అన్నారు. కాని అందుకు మా ఆవిడ ఉమ మొదట్లో అసలు ఒప్పుకోలేదు. ‘మావయ్య గారూ, మీరు శ్రమ పడటం నాకు ఎంత మాత్రం ఇష్టం లేదు. మీ ఆరోగ్యం పాడైతే?’ అంటూ ఎంతో బాధపడింది. నేనూ అదే మాట అన్నాను. ‘ఇలా నేను ఆలోచించటానికి ఒక కారణముంది. అసలే రోజులు బాగా లేవు. పిల్లల విషయంలో జరుగుతున్న అఘాయిత్యాలు మనకు తెలుసు. మన పిల్లల వెంట మనం ఉంటే మనకి ఎంతో నిశ్చింతగా ఉంటుంది. ఈ విషయంలో మీరు నా మాటని ఒప్పుకోండి’ అన్న నాన్నగారి అభిప్రాయాన్ని మన స్ఫూర్తిగా ఒప్పుకున్నాం.

“ఈ విధంగా నాన్నగారు పిల్లలతోపాటు స్కూలుకెళ్లటం, మధ్యాహ్నం దగ్గరుండి వాళ్లకి అన్నం తినిపించటం, సాయంత్రం ఇంటికి తీసుకురావటం దినచర్యగా మారింది. కొన్ని రోజులు గడిచాయి. ఒక రోజు నాన్నగారు మాటల మధ్యలో తన ఉద్దేశ్యాన్ని నాతో చెప్పారు. విన్న నేనూ, మా ఆవిడా, ఏం చెప్పాలో తెలియక మాట్లాడలేకపోయాం.”

“మీ నాన్నగారి ఉద్దేశం ఏమిటి?” కృష్ణమోహన్ ఆరాటంగా అడిగాడు. “మనకి, మన పెద్దవాళ్లు ఏదో ఒక మాట చెపుతుంటారు, సహజం. అందరి కుటుంబాల్లోనూ జరిగేదే. మనం సర్దుకుపోవాలి, తప్పదు మిత్రమా! కానీ, నీ వాలకం చూస్తుంటే మా నాన్నగారి ఉద్దేశం, నీకు మీ ఆవిడకి నచ్చి ఉండదు.” కృష్ణమోహన్ ఊహిస్తూ మాట్లాడాడు. అతని ఊహలో నిజం ఉంది.

“మా నాన్నగారి ఉద్దేశం ఏమిటంటే స్కూలు పిల్లలకి ప్రయివేట్లు చెప్పాలను కుంటున్నాను పిల్లలకి ప్రయివేటు చెప్పవలసిన, అవసరమేమిటో మాకు అర్థం కావటం లేదు. ఇదే విషయంలో రోజు ఆయనకీ, మాకూ మధ్య వాదోపవాదాలు. విషయం మరిపిద్దామని ఎంత ప్రయత్నించినా నాన్నగారు పట్టు వదలటం లేదు!” నిస్సహాయంగా ఉన్న నా పరిస్థితి అర్థమయ్యేటట్టు కృష్ణమోహన్‌కు చెప్పాను.

కృష్ణమోహన్ కొంచెం సేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు. “ఈ వయసులో స్కూలు పిల్లలకి ప్రయివేట్లు చెప్పాలనే ఆలోచన కలిగిందా? ఈ ఆలోచన ఆయని కెందుకొచ్చినట్టు?” ఆశ్చర్యంగా అడిగాడు.

“కారణం తెలియదు. ఎన్నిసార్లు అడిగినా, ‘ముందు పిల్లలకి ప్రయివేటు చెప్పించుకునే వాళ్లెవరైనా ఉంటే వాకబు చెయ్యి. అంతే, కాదు నీ ఆఫీసులో కొలీగ్స్‌తో కూడా మాట్లాడు’ అంటూ నాన్నగారి పోరు. ఈ తలపోటు భరించలేనందువల్లే ఆదివారం కూడా ఆఫీసులో మనసుకి ప్రశాంతత కలుగుతుందని వచ్చాను.”

నా మాటలు విన్న కృష్ణ మోహన్ నా వైపు ఓరగా చూశాడు.

“ ‘మా నాన్నగారు ప్రయివేట్లు చెప్పగలరు. దయచేసి మీ పిల్లల్ని మా ఇంటికి పంపండి, అలా వీలు కాకపోతే మా నాన్నగారే మీ ఇళ్లకు వస్తారు’ అని నేను చెప్పగలనా? అలా చెబితే, ‘కొడుకు ఇంట్లో ఆదరణ కరవైపోయుంటుంది. పాపం ముసలాయన తనని తానే పోషించుకునే స్థితిలో ఉండి ఉంటాడు’ అని ఎవరిష్టమొచ్చినట్టుగా వాళ్లు మాట్లాడి నన్ను అసహ్యించుకుంటారా, లేదా? నువ్వే చెప్పు...” కృష్ణమోహన్‌ని మార్గం చూపెట్టమనే అర్థంతో మాట్లాడాను.

ఆలోచనల్లో ఉన్న కృష్ణమోహన్ నా వైపొకసారి చూశాడు. అతని కళ్లలోకి నేను ఆశగానూ, ఆర్తిగానూ చూశాను.

“ప్రస్తుతం ఒక పని చెయ్యి” అనగానే, ఆసక్తిగా కృష్ణమోహన్

వైపు చూశాను.

"నేను, మా అమ్మాయినీ, అబ్బాయినీ, మీ నాన్నగారి దగ్గరికి ప్రయివేటుకి పంపిస్తాను. స్కూలు నుంచి వచ్చాక సాయంత్రం వస్తారు" అంటున్న కృష్ణమోహన్ మాటల్ని మధ్యలో ఆపేశాను.

"మీ పిల్లలకి ట్యూషన్ అవసరం ఉందని నిజంగానే నువ్వు అనుకుంటున్నావా?"

"విశ్వనాథ్, అది నిర్ణయించేది నువ్వు, నేనూ కాదు, మీ నాన్నగారు. ఇటువంటి ఆలోచనలు అరుదుగా వస్తుంటాయి. అందుకు కారణమేమిటో, ఆయన ఆలోచనకు అర్థమేమిటో ముందు ముందు తెలుస్తుంది. ఈ విషయం గురించి ఇంక నువ్వు మనసులో మథనపడకు. రేపు సాయంత్రం నుంచి ప్రయివేటు ప్రారంభించమని, మీ నాన్నగారికి నువ్వు నా మాటగా చెప్పు!" కృష్ణమోహన్ మాటకి తిరుగుండదు.

"ఇన్నాళ్లూ మా పిల్లలు కంప్యూటర్ గేమ్స్ మీద మోజు పడి సాయంత్రం పూట ఇంటర్నెట్ కేఫ్‌లో గడిపేవారు. ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నామో మాకు తెలిసేది కాదు. నేను వెళ్లి వాళ్లని ఇంటికి తీసుకొచ్చేవాడిని. సెలవు రోజుల్లోనూ, ఆదివారాల్లోనూ కార్టూన్ ప్రోగ్రాములు చూస్తూ గడిపేసే వారు" కృష్ణమోహన్ మాట్లాడుతున్నాడు. "స్కూల్లో చదువుకుంటూ, హోమ్ వర్కు కూడా స్కూల్లోనే చేసుకుని మరీ ఇంటికి వస్తున్న పిల్లల్ని, ఏమనడానికీ మాకు మనసొప్పేదికాదు" మధ్యలో లలిత మాటలు.

ఎంతో నమ్మకంగా కృష్ణమోహన్ చెప్పాడు. కాని నా మనసులో అనుమానాలు. "కాలం గడుస్తుంది. మనిషి జీవితాన్ని అర్థవంతంగా నడిపిస్తుంది." ఏదో పుస్తకంలో ఎప్పుడో చదివిన వాక్యం గుర్తుకొచ్చింది.


ఆ రోజు ఆదివారం. డ్రాయింగ్ రూములో కూర్చుని పుస్తకం చదువుకుంటున్నాను. వరండాలో కూర్చున్న నాన్నగారు, పిల్లలకు ప్రయివేటు చెపుతున్నారు.

నాన్నగారికి పిల్లలకి ప్రయివేటు చెప్పడంలో ఎంతో ఆసక్తి కనపడుతోంది. ఇలా చెయ్యటంలో ఆయనలో ఒక లక్ష్యం ఉందనీ, అది సాధించాలనే పట్టుదలతో శ్రమిస్తున్నారనీ, ఆయన్ని చూస్తుంటే మెల్లమెల్లగా నాకు అర్థమవుతోంది.

ప్రస్తుతం ఇంట్లో ఎంతో ప్రశాంతత ఏర్పడింది.

వీధి గేటు చప్పుడయ్యింది. కృష్ణమోహన్ ఫ్యామిలీతో వస్తున్నాడు.

"రండి రండి!" అంటూ వాళ్లకు ఎదురెళ్లి లోపలికి తీసుకొచ్చాను. వసారాలో ఉన్న నాన్నగారికి నమస్కరించి, పిల్లల్ని ఆయన దగ్గర కూర్చోమని చెప్పాడు. నేనూ, మా ఆవిడా, కృష్ణమోహన్ భార్య లలితా, డ్రాయింగు రూములో కూర్చున్నాం. ఆ మాటా, ఈ మాటా మాట్లాడుకుంటున్నాం.



"విశ్వనాథ్, మా కుటుంబం మీ ఇంటికి రావటానికి ఒక ప్రత్యేకమైన కారణం ఉంది" మాటల సందర్భం మారుస్తూ అన్న కృష్ణమోహన్ వైపు అర్థం కాక చూశాను.

"ఇలా ఊరించటం కృష్ణమోహన్ గారికి అలవాటే..." కృష్ణమోహన్ అలవాటు తెలిసిన ఉమ మాటలు.

"మీరు ఏమన్నా అనుకోండి. కాని మా వారు చెప్పబోయే విషయం విన్నాక, మీరు అవుననుకోకుండా ఉండలేరు" లలిత భర్తని ప్రోత్సహిస్తూ మాట్లాడింది.

"అయితే ఇంకా ఆలస్యమెందుకు, వెంటనే చెప్పండి" లలిత మాటలు అర్థవంతంగా ఉండడంతో, మా కుతూహలం పెరిగింది.

"ఇన్నాళ్లూ మా పిల్లలు కంప్యూటర్ గేమ్స్ మీద మోజు పడి సాయంత్రం పూట ఇంటర్నెట్ కేఫ్‌లో గడిపేవారు. ఎంత డబ్బు ఖర్చుపెడుతున్నామో మాకు తెలిసేది కాదు. నేను వెళ్లి వాళ్లని ఇంటికి తీసుకొచ్చేవాడిని. సెలవు రోజుల్లోనూ, ఆదివారాల్లోనూ కార్టూన్ ప్రోగ్రాములు చూస్తూ గడిపేసే వారు" కృష్ణమోహన్ మాట్లాడుతున్నాడు. "స్కూల్లో చదువుకుంటూ, హోమ్ వర్కు కూడా స్కూల్లోనే చేసుకుని మరీ ఇంటికి వస్తున్న పిల్లల్ని, ఏమనడానికీ మాకు మనసొప్పేదికాదు" మధ్యలో లలిత మాటలు.

"ఇప్పుడివన్నీ లేవు. మన పాత సినిమాలు, ముఖ్యంగా పౌరాణికం సినిమాలు కావాలని పట్టుబట్టి మా చేత సిడిలు కొనిపించారు. ఏ మాత్రం టైము దొరికినా వాటినే చూస్తూ, మమ్మల్ని కూడా చూడమని బలవంతంగా కూర్చోబెడుతున్నారు. నిజంగా మా పిల్లల్లో అనుకోని మార్పు కలిగింది. మరో ముఖ్యవిషయం కూడా ఉంది. ఈ మధ్య వాళ్ల స్కూల్లో తెలుగు పద్యాలు చెప్పమని టీచర్ అడిగారట. భారతంలోని పద్యాలు, భాగవతంలోని పద్యాలు అక్షరం కూడా తప్పు లేకుండా చెప్పారట. ఆ రోజు ఇంటికొచ్చాక మాతో ఎన్నోసార్లు చెప్పారు. ఇదంతా మీ నాన్నగారి ప్రయివేటు ప్రభావం!"

కృష్ణమోహన్ మాటలు వినగానే నేనూ, ఉమా, ఒకరినొకరం చూసుకున్నాం.

"ఇప్పుడు నేనూ, మా ఆవిడా ఎంతో బాధపడుతున్నాం" కృష్ణమోహన్ మాట తీరుకి మరోసారి మరో ఆశ్చర్యం! "మా పిల్లల్లాగే మేమూ చిన్నప్పుడు తెలుగు పద్యాలు నేర్చుకుని ఉండాల్సిందని" అతిశయోక్తి లేకుండా మాట్లాడుతున్నారు వాళ్లిద్దరూ.

ఇలా జరుగుతుందని ఆలోచించావా? పొరపాటైందనుకుంటున్న మా మనసులు, మన ముందు తరాల వాళ్లు మాట్లాడిన మాటలు అనుభవాల్ని వ్యక్తం చేస్తాయి. అంతే కాదు, మనం పోగొట్టుకున్న బ్రతుకు విలువలను తెలియచేస్తాయి.

నాన్నగారు దినచర్యల్లో పాటిస్తున్న సమయం విలువని అర్థం చేసుకుంటున్నాను.